RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 417 | 07 మంగళవారం జులై 2026. | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా

# లూటీ చేశారు

**: పొన్నం ప్రభాకర్**



అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందంటూ తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఎదుగుదల కోసం దేవుడిని వాడుకోవడంలో బీజేపీ పరాకాష్ఠకు చేరిందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు తమ స్తోమతకు తగినట్లుగా రామయ్య గుడి కోసం విరాళాలు ఇస్తే, కమలం పార్టీ నేతలు ఆ సొమ్మును కూడా వదలకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు."బీజేపీ నాయకులు శ్రీరాముడి పేరును, అక్షింతలను అడ్డం పెట్టుకుని ఇళ్ల వెంట తిరిగి విరాళాలు వసూలు చేశారు. తీరా చూస్తే ఆ నిధుల్లోనే కోట్లాది రూపాయల అవినీతికి తెరలేపారు. దేవుడి హుండీలోని సొమ్మును సైతం లూటీ చేయడం దేశ ప్రజలందరినీ అవమానించడమే" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతల అసలు రంగును, వారి అవినీతి అక్రమాలను అక్కడి స్థానిక ప్రజలు ముందే గుర్తించారని... అందుకే అయోధ్య పరిధిలోని లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు ఓడించి బుద్ధి చెప్పారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. భక్తి వేరు, రాజకీయం వేరని స్పష్టం చేసిన మంత్రి... ఈ విరాళాల కుంభకోణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లదే పూర్తి బాధ్యతని అన్నారు. దేవుడి పేరుతో సాగించిన ఈ పెద్ద స్కాంపై బీజేపీ తక్షణమే స్పందించాలని, దేశ ప్రజలందరికీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో రాజకీయ వ్యాపారం చేసే శక్తులను ప్రజలు ఇకనైనా గుర్తించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

### ఎస్బీఐ క్యాప్స్‌కు

# బాధ్యతలు అప్పగించండి

**: కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ**

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఆదివారం ఆయన ఒక లేఖ రాశారు. మెట్రో ఫేజ్-1 స్వాధీనానికి వీలుగా దాని విలువను లెక్కించేందుకు, అలాగే ఫేజ్-2 ఆర్థిక నిర్మాణాన్ని పరిశీలించేందుకు ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్ (రాదీ× జూూరా)కు తక్షణమే బాధ్యతలు అప్పగించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. ఫేజ్-1 స్వాధీన ప్రక్రియ సుదీర్ఘంగా సాగడం వల్ల ప్రాజెక్టు నిర్వహణలో రోజువారీ సవాళ్లు, అనిశ్చితి నెలకొంటున్నాయని సీఎం తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ జాప్యం ఫేజ్-2 డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ఏర్పాట్లపై ప్రభావం చూపుతోంది. దీనివల్ల ప్రాజెక్టు అమలు ఆలస్యమై, కాలాతీతం కావడం వల్ల ఫేజ్-2 వ్యయం పెరిగే ప్రమాదం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. జూన్ 24న ఢిల్లీలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డిల సమక్షంలో మంత్రి మనోహర్ లాల్‌తో జరిగిన చర్చలను రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ సమావేశంలో, మెట్రో ఫేజ్-1 స్వాధీనం, దాని అధిక వడ్డీ రుణాల రిఫైనాన్సింగ్‌తో పాటు ఫేజ్-2 విస్తరణకు నిధుల సమీకరణపై అధ్యయనం చేసే బాధ్యతను ఎస్బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని అంగీకారం కుదిరిందని తెలిపారు. సమావేశం జరిగి చాలా కాలం గడిచినా, ఎస్బీఐ క్యాప్స్‌కు ఇప్పటికీ బాధ్యతలు అప్పగించలేదని, విధివిధానాలు ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ సమన్వయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించిందని గుర్తు చేశారు. ఢిల్లీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేసి, ఫేజ్-1 స్వాధీన ప్రక్రియను పూర్తి చేసి, ఫేజ్-2 విస్తరణకు మార్గం సుగమం చేసేలా చూడాలని కోరారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాసి, సంబంధిత మంత్రిత్వ శాఖలతో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.



### వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి...

# నీరు అందించి చూపిస్తాం : కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించుకుని బీఆర్ఎస్ నేతలు పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుంది. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తాం" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద



కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు వాగ్వాదం అనంతరం కాన్వాయ్ ముందుకు సాగింది.

## హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం..

## రంగంలోకి ఉన్నతాధికారులు



హైదరాబాద్ నగరానికి తలమానికమైన హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో అక్రమ నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించారు. నీటిపారుదల శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఓ నిర్మాణాన్ని చేపడుతోందని ఫిర్యాదులు రావడంతో సోమవారం ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల నేతృత్వంలోని బృందం నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి తమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని నీటిపారుదల శాఖ స్పష్టం చేయడంతో ఈ తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పూర్తిస్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టే నిర్మాణాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ నగరానికి చారిత్రక, పర్యావరణ వారసత్వంగా ఉన్న హుస్సేన్ సాగర్‌ను సంరక్షించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు

**: రాంచందర్ రావు**

జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన



అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ వల్లే ఈ పక్షపాతమని... హైడ్రా అందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలని, లేనిపక్షంలో విపక్షాల అక్రమాలపై రాష్ట్రవ్యాప్త పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

## అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ..

### సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను



అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని చారిత్రక పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు.

# జగదాంబ సేవాలాల్ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

## :ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్,జూలై05(హైద్రాబాద్ ఎస్టేట్):
జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.ఆదివారం రోజు మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి తండాలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ జగదాంబసేవాలాల్ దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలుగా ఉండటమే కాకుండా సమాజంలో ఐక్యత, సోదరభావం,సాంస్కృతిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. జగదాంబ అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను అభినందించిన ఆయన, భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత రావు,మద్దెల రమేష్,కొక్కుప్రవీణ్,ఎస్ కె. అహ్మద్,నర్సారెడ్డి,బిక్షపతి, అందే కొండల్ రెడ్డి,సంగు స్వామి,మావురం రాజు,రవి సెట్,నగేష్ పాతూరి సిద్ధ రాములు,మెట్టు



యాదగిరి,గొల్ల రాజు,నవాత్ మహేష్,మధు,సతీష్, మద్దూరి భాను,శ్రీకాంత్ సల్మాన్,ప్రసాద్,గణేష్, నాయకులు కార్యకర్తలు యువత తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి రోహిత్ రావు కు పాపన్నపేటలో కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

## రూ. 22.50 కోట్ల మంజీరా రోడ్డు మంజూరుపై హర్షం





మెదక్,జూలై07 (హైద్రాబాద్ ఎస్టేట్):
మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితంగా కామారెడ్డి జిల్లా, ధర్మారెడ్డి నుండి మెదక్ జిల్లా,పాపన్నపేట మండలం ముద్దాపూర్ వరకు,వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు- మంజీరా నదిపై HLB G Approach Road నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 22.50 కోట్లులి నిధులు మంజూరు చేసింది. ఈశుభవార్తతో ఉబ్బితబ్బిబ్బైన పాపన్నపేట మండల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఆదివారం రోజు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

ఈసందర్భంగా పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ మాట్లాడుతూ వెంకంపల్లి,ముద్దాపూర్ గ్రామ ప్రజలు గత 20 సంవత్సరాలుగా మేము పడుతున్న బాధను అర్థం చేసుకుని మాకు రోడ్డు సౌకర్యం తెప్పించిన మా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.మారవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన డైనమిక్ లీడర్ మీరేన ని కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ
డా.మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలోనే మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆయన ఒక ప్రజా నాయకుడుని కొనియాడారు. ఈకార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్పా,మాజీ జడ్పీటీసీ ఎల్.మల్లప్ప,కుర్తివాడ, లింగాయి పల్లి సర్పంచ్లు శ్రీధర్,సిద్ధప్ప,నాయకులు పంతులు భూమయ్యా, ఏడు పాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు పార్శి నర్సింలు గుప్తా,కే.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మౌనిక రాజు నాయక్,మాజీ కో- ఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్ పాషా,పాపన్నపేట మాజీ ఉపసర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్,ముశెట్టి కిష్టయ్య, సుంకరి శివయ్య,బెస్త శ్రీశైలం, పిరంగి నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారం

## MLC నెల్లికంటి సత్యం


హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మర్రిగూడెం
మర్రిగూడ మండలం కుదబాక్షిపల్లిలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం ఎర్రజాల సుజాత అధ్యక్షతన జరిగింది.
ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లిగారు హాజరైలి వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అయినవని అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిబద్ధతతో గ్రామాలలో పని చేస్తే ప్రజలు పార్టీని ఆదరిస్తారని ఏ సమస్యకైనా పోరాటాల ద్వారా పరిష్కారం లభిస్తుందని ప్రజాస్వామ్యంలో ప్రజలు ఈ మాత్రం స్వేచ్ఛ స్వాతంత్రంతో ఉన్నారంటే నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పోరాటాల ఫలితమేనని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తూ పేద ప్రజలు మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని కూడా పేరు మార్చి వేద ప్రజల హక్కులను హరించే విధంగా ప్రయత్నం చేస్తూ యువతను విస్మరించాయని ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఓటు వేసిన ప్రజల పక్కదోవ పట్టించారని కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోవడంలో యువతని మోసం చేస్తుందని అన్నారు. ఉద్యోగాల గురించి చెప్పకపోగా ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటీకరణ చేయడానికి శ్రీకారం చుట్టి ఉద్యోగాలు యువతకి లేకుండా చేసే ప్రయత్నం. యువతని మభ్య పెట్టడానికి మతం కులం అనే పేరు తోటి దేశంలో మతవిద్వేషాలని రెచ్చగొడుతున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో ఇంతవరకు వాటిని పరిష్కరించలేదని రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా యూరియా యాప్ని తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే యూరియా యాప్ ను రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ బి సురేష్ సిపిఐ గ్రామ శాఖ మేదరి



యాదయ్య విస్కీల మహేందర్ కామ్రేడ్ సత్యం పున్నం లక్ష్మయ్య విరజాల మహేందర్ యాట గిరి పొట్ట గిరి పొట్ట అశోకు తానేడారుపల్లీ ఈశ్వర్ అయితేగొని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 112 వినతులు ఫిర్యాదుల పరిష్కారానికి వేగం పెంచాలి: అదనపు కలెక్టర్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 6:-
ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఈ సోమవారం విశేష స్పందన లభించింది. రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి వినిపిస్తూ మొత్తం 112 వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతర సమీక్షతో చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 36, ఇతర శాఖలకు చెందిన 76 దరఖాస్తులు అందగా, మొత్తం 112 ఫిర్యాదులు నమోదు అయ్యాయి.



కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట్ గ్రామంలో రూ.20 లక్షలతో అండర్ డ్రైనేజీ పనుల ప్రారంభం



( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 06:)
మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో అమీర్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మన్సన్‌పల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన అండర్ డ్రైనేజీ పనులను ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి.హెచ్. యాదయ్య , గ్రామా సర్పంచ్ పోతుల మల్లమ్మ నారాయణ,ఉపసర్పంచ్ చేగురి చంద్రకళ నరసింహ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మన్సన్‌పల్లి వెంకటేష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, గ్రామ సెక్రటరీ రుషిక నేత, మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్ వార్డు సభ్యులు డప్పు జనార్ధన్, ఎం.డి. షఫీ, కావలి సురేష్, పోతుల నర్సింగ్, వన్నాడ శ్రీశైలం, మంచినీళ్ల శ్రీనివాస్, అలవాల మంచేందర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎర్ర చంద్ర మోహన్, వర్కల రమేష్ గౌడ్, కడల భాస్కర్, మాజీ వార్డు సభ్యులు బస్వా యాదయ్య, సాంబ మల్లేష్, ఆవుల అశోక్, దేవారం గౌడ్, గల్లా యాదయ్య, కేజే ప్రసాద్, పెంటల వెంకటేశం, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు నీగోళ్ళ బాలరాజు, వర్కల ఈశ్వరయ్య, ఆవుల రమేష్, గల్లా అనిల్, వంశీ గౌడ్,కంది వినేయ్ బాలు తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

---



కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతు పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎం.దశరథ్ నాయక్ కోరారు. సోమవారం హైదరాబాద్ బషీర్బాగ్లో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం లక్షల కోట్లు పెట్టి నిర్మించింది రైతుల కోనమేనన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లను సాగుకు మళ్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. కాళేశ్వరం విషయమై అధికార, ప్రతిపక్ష పార్టీలు సవాళ్ళు, ప్రతి సవాళ్లకు పోతే రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 338 కోట్లతో నాలుగు లైన్ల రహదారుల నిర్మాణానికి నేడు శంకుస్థాపన



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 6:-
రంగారెడ్డి జిల్లా: ఎల్బీనగర్ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. రూ.338 కోట్ల వ్యయంతో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో చేపట్టనున్న ఆధునిక నాలుగు లైన్ల రహదారుల నిర్మాణ పనులకు మంగళవారం (జూలై 7) శంకుస్థాపన జరగనుంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్ గ్రామంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి తదితరులు హాజరుకానున్నారు.ప్రాజెక్టులో భాగంగా హయత్‌నగర్‌తొర్రూర్‌కోహెడఅనాజ్‌పూర్, అనాజ్‌పూర్‌అబ్దుల్లాపూర్‌మెట్‌బండరావిర్యాల, హయత్‌నగర్‌కుంట్లూరుపసుమాములతారామతిపేట, సాగర్ రోడ్డుఇంజాపూర్‌తొర్రూర్‌బ్రాహ్మణపల్లిరాగన్నగూడ, సాగర్ రోడ్డుఇంజాపూర్‌హయత్‌నగర్ మార్గాలను నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయనున్నారు. ఈ పనులు పూర్తయితే తుర్కయాంజాల్, తొర్రూర్, పెద్ద అంబర్‌పేట్, కుంట్లూరు, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రాంతీయ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, జిహెచ్ఎంసి తొర్రూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోషిక ఐలయ్య తెలియజేశారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



జీవీఎంసీ 84వ వార్డులో సిరసపల్లి గ్రామం జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ లో మాజీ ఎంపీటీసీసిరసపల్లి సన్యాసిరావు , మరియు గ్రామ పెద్దలు వారి ఆధ్యర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 66 మంది కంటి రోగులను పరీక్షలు చేసి కంటి ఆపరేషన్ కొరకు 20 మందిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు,మిగిలినవారికి ఉచిత కంటి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరసపల్లి సన్యాసిరావు , మాజీ కార్పొరేటర్ మదంశెట్టి చిన్నతల్లి నీలాబాబు , మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ , గవర సురేష్,దానాపోయిన శ్రీనివాసురావు ,చుచుకొండ రమణ మరియు గ్రామ పెద్దలు ,శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ గంగాధర్ , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్,నర్సింగ్ స్టాఫ్ వనజ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
07 మంగళవారం జూలై 2026.

## వివాహ వేడుకలో బీజేపీ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిసిన నాయిని సత్యనారాయణ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 6:-
వివాహ వేడుక వేదికగా రాష్ట్ర బీజేపీ నాయకులు నాయిని సత్యనారాయణ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రముఖ నేతలను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి , రాజ్యసభ సభ్యుడు, రాజ్యసభ స్టాండింగ్ కమిటీ చైర్మన్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , బీజేపీ రాష్ట్ర కార్యదర్శి లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీలో నాయకులు నాయిని సత్యనారాయణను ఆప్యాయంగా పలకరించి, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింత చురుకుగా పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై సంక్షిప్తంగా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై నాయకులతో కలిసి ముచ్చటించారు.

## రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది: సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 6:-
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్లరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోతుబండ తండాలో ఫోర్త్ సిటీ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులతో మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రాజెక్టు పేరుతో భూములు స్వాధీనం చేసుకున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా భూములపై రీ-సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల హక్కులను పరిరక్షించడంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మంగళ్లిగడ్డ తండాలో రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రవీణ్ నాయక్, గోవర్ధన్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనరసింహారెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్, సురసాని సురేందర్ రెడ్డి, దేవరశెట్టి చంద్రశేఖర్, మేఘనాథ్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీస్ జెండాను గ్రామ గ్రామాన ఎగురవేసి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

### --- పద్మ శ్రీ గౌ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు



హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) హైదరాబాద్
ఎమ్మార్పీయస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీయస్ జెండాను ఎగురవేదం
మూలి మహేష్

ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షుడు ఏబీసీడీ వర్గీకరణ కోసం ఎంతో మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రాణాత్యాగాలు చేయడం జరిగింది. పోరాటంలో భాగంగా పోలీసులు ఉద్యమకారులపై ఎన్ని కేసులు పెట్టి లాఠీ దెబ్బలకు సైతం వెనుకాడకుండా ప్రాణాలను పణంగా పెట్టి జాతి భవిష్యత్తు కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉంది ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ వ్యవస్థపాకులు మాన్య,,పద్మశ్రీ,,మందకృష్ణ మాదిగ సారథ్యంలో గత 32 సంవత్సరాల నుండి పార్టీలకతీతంగా ఎన్ని అటుపోట్లు ఎదురైనా నిరంతరం ఉద్యమాలు కొనసాగించడం జరిగింది. ఆ నాడు ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ప్రానత్యాగల వల్ల ఎస్.సి వర్గీకరణ.“ ఆరోగ్య శ్రీ పథకం , వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్. రేషన్ బియ్యం కోట పెంపకం,చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని పోరాటం, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో “ఎమ్మార్పీయస్“ కీలక పాత్రను పోషించడం, ఇలా ఎన్నో ఉధ్యమాలు చేసి మన హక్కులను సాధించుకోవడం.. జాతికి ఎంతో గర్వకారణం. కావున ప్రతి గ్రామంలో ప్రతి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ జెండా జరుపాలి . ఈ కారిక్రమలో మండల్ అధికార ప్రతినిధి మాస్కు యాదయ్య, ఉపాధ్యాక్షడు చిన్నోళ యాదయ్య,యాచారం అధ్యక్షులు మస్కు మహేందర్, చింతపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కొండు శంకర్, ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షుడు జోగు సత్యం, వి.హెచ్.పి.ఎస్ చింతపట్ల అధ్యక్షుడు చెక్క రాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మస్కు యాదగిరి, కొమగల రాజు, కుంటి శంకర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం.

## గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములను వెంటనే అప్పగించాలి

### – అక్రమ ఆక్రమణదారులను తొలగించాలి

### – అధికారులు నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉద్ధృతం చేస్తాం

### డాక్టర్ పిట్టా వరప్రసాద్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి రంపచోడవరం, జూలై 6:

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం గొంటు వానిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో 2004 నవంబర్ నెలలో సుమారు 30 మంది గిరిజన కుటుంబాలకు ఒక్కొక్కరికి ఎ 30 సెంట్లు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా భూములు నేటికీ గిరిజనేతరుల అక్రమ ఆధీనంలో ఉండటం అత్యంత అన్యాయమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి డాక్టర్ పిట్టా వరప్రసాద్ తీవ్రంగా ఖండించారు.

ప్రభుత్వం గిరిజనుల జీవనోపాధి కోసం ఇచ్చిన భూములను గిరిజనేతరులు అనుభవిస్తుండగా, అసలైన పట్టాదారులు భూములకు దూరంగా ఉండటం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గిరిజనులకు మంజూరైన భూములను వారికి అందించడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆందోళనకరమని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో గిరిజనులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు పాల్గొని తమ భూములపై హక్కు కల్పించాలని నినదించారు. అనంతరం ఐటీడీఏ జాయింట్ కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో 2004లో మంజూరైన పట్టా భూములపై ప్రత్యేక సర్వే నిర్వహించి, గిరిజనేతరుల అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలని, అసలైన గిరిజన పట్టాదారులకు భౌతిక స్వాధీనం కల్పించాలని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు పునరావృతం కాకుండా శాశ్వత రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ, “గిరిజనుల భూముల పరిరక్షణ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములను గిరిజనులకు అందించకుండా గిరిజనేతరులు అనుభవించడం చట్టవిరుద్ధం. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని గిరిజనులకు న్యాయం చేయాలి. ఆలస్యం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆధ్వర్యంలో విస్తృత ప్రజా ఉద్యమాన్ని చేపడతాము“ అని హెచ్చరించారు. గిరిజనుల భూమి హక్కులను



పరిరక్షించడంలో ప్రభుత్వం రాజీ పడకూడదని, చట్టవ్యతిరేక ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని, ప్రతి గిరిజన కుటుంబానికి న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

జారీ చేసినవారు:

డాక్టర్ పిట్టా వరప్రసాద్
రాష్ట్ర అధ్యక్షులు & జాతీయ కార్యదర్శి
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్)

## ఐసీటీ ఉద్యోగులపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడేదెప్పుడు..?

### విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు.. ఇంకా విధుల్లోకి తీసుకోని ట్రైబల్ వెల్ఫేర్ శాఖ

### థర్డ్ పార్టీ రెన్యూవల్ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్

### లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం:- వెలిశాల క్రిష్ణమాచారి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జూలై 6
గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఐసీటీ ఉద్యోగుల భవితవ్యంపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఐసీటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి డిమాండ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు పూర్తయినా థర్డ్ పార్టీ ఏజెన్సీ రెన్యూవల్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఐసీటీ ఉద్యోగులు విధులకు దూరంగా ఉండాల్సి వస్తోందని, దీనివల్ల ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నామని ప్రకటిస్తుంటే, మరోవైపు అదే డిజిటల్ విద్యకు వెన్నెముకగా నిలిచే ఐసీటీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకపోవడం విరుద్ధమైన చర్య అని విమర్శించారు. ఆశ్రమ పాఠశాలలు, గిరిజన విద్యాసంస్థల్లో కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, సాంకేతిక నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించే ఉద్యోగులను నిరీక్షింపజేయడం వల్ల విద్యార్థుల విద్యాపైనా ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 30న హైదరాబాద్‌లోని ప్రజావాణిలో వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించగా, సమస్యను ట్రైబల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం జూలై 1న రాష్ట్ర సచివాలయంలో ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సంతోష్ బి.ఎం., ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా, వారం రోజుల్లో థర్డ్ పార్టీ ఏజెన్సీ రెన్యూవల్ పూర్తి చేసి విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అలాగే కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఉప సంచాలకులు దిలీప్ కుమార్‌లను కలిసి సమస్య వివరించగా, సంబంధిత టీజీటీఎస్ కార్యాలయానికి రెన్యూవల్ ఫైల్ పంపించామని, త్వరలో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారని చెప్పారు. అయితే గడువు ముగియడానికి వచ్చినా ఇప్పటివరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ కాకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు దారితీసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉద్యోగులు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. నెలల తరబడి ఉపాధి లేక ఉద్యోగులు అప్పులు చేసి కుటుంబాలను పోషించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, నిత్యావసర ఖర్చులు భరించలేని స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిగణించి వెంటనే పరిష్కరించాలని కోరారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఐసీటీ ఉద్యోగులకు అమలు చేస్తున్నట్లుగానే గిరిజన సంక్షేమ శాఖ ఐసీటీ ఉద్యోగులకు కూడా నెలకు





రూ.22,700 వేతనం చెల్లించాలని, సేవా భద్రత కల్పించాలని, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీలను అమలు చేసి థర్డ్ పార్టీ ఏజెన్సీ రెన్యూవల్ పూర్తి చేసి ఐసీటీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు, కలెక్టరేట్ల ముట్టడులు చేపడతామని హెచ్చరించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం విస్మరిస్తే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని, ఆ పరిస్థితులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వెలిశాల క్రిష్ణమాచారి స్పష్టం చేశారు

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

### వచ్చే వారం రోజుల్లో ఫారాల పంపిణీ పూర్తి లక్ష్యం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 6:-
రంగారెడ్డి జిల్లా: రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఎన్నికల నమోదు అధికారులు (జు=ాం), సూపర్వైజర్లు ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల సహకారంతో క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలు సేకరించి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే 88.58 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ఫారాల పంపిణీని వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.




వచ్చే వారం రోజుల్లోనే ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియలను పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు (జు=ాం)తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# దివ్యాంగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

## దివ్యాంగ వేదన దీక్షలలో పలువురు వక్తలు.







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము దివ్యాంగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల ఉద్యమం చేస్తామని పలువురు వక్తలు హెచ్చరించారు సోమవారం నాడు సరూర్నగర్ లోని హుడా కాంప్లెక్స్ ఎంట్రెన్స్ వద్ద సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగ్ వేదన దీక్ష జరిగింది.ఈ దివ్యాంగ్ వేదన దీక్షకు పలువురు ప్రముఖులు హాజరై మద్దతు ప్రకటించారు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె.వి గౌడ్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల బాలస్వామి సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ హైదరాబాద్ రీజన్ ఇంచార్జ్ వరంగల్ రమేష్ మల్కాజిగిరి మున్సిపల్ ఇంచార్జ్ రాపాక వెంకట్ విద్యార్థి విభాగం నాయకులు ప్రదీప్ పాశం వంశీ తదితరులు ఆధ్వర్యంలో దివ్యంగుల వేదన దీక్ష కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, మరుగుజ్జు వికలాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, మహిళా వికలాంగ నాయకురాలు జయలక్ష్మి,, ధనలక్ష్మి, బాలలత, తదితర వికలాంగ నేతలు పాల్గొన్నారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి చిరంజీవులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసం సత్యనారాయణ, బీసీ నేతలు బొమ్మ రఘురాం నేత, కాసెట్టి కుమార్ తదితరు పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్లు 2000 రూపాయలు అదనంగా కలిపి 6000 పెంచుతామని హామీ ఇచ్చి అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు లక్షల కోట్ల బడ్జెట్లో వికలాంగులకు కేటాయించేది అతి తక్కువైనా వారికి కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడం పాలకుల చిత్తశుద్ధి లోపమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము వికలాంగుల చట్టం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా వికలాంగుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తుందని, నిర్లక్ష్యం వహిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం

## – జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి గుంటూరు

ప్రశ్న సమాజ పురోగతికి నాంది అని ప్రశ్నించే గొంతుకలను నిర్బంధిస్తే,అణిచి వేస్తే ఫాసిజానికి పునాది అవుతుందని యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై గత 5 రోజులుగా 5 పోలీస్ స్టేషన్ల సిబ్బంది అక్రమంగా అదుపులోకి తీసుకోవడం న్యాయస్థానాలు బెయిల్ ఇస్తున్న మరలా వెంటనే మరో పోలీస్ స్టేషన్ సిబ్బంది అదుపులోకి తీసుకోవడం అధికార పార్టీ నేతలు పోలీస్ వ్యవస్థ దుర్వినియోగం చేయడానికి పరాకాష్ట అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఈనెల 5వ తేదీన ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అధికార పార్టీ నేతల కనుసన్నలలో పోలీస్ వ్యవస్థ కొనసాగించడం వలన పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలలో అపనమ్మకం పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఘోరంగా విఫలమౌతుందని, సాయి కృష్ణ లాకప్ డెత్, క్రాంతి కుమార్ ఆత్మహత్యలే నిదర్శనం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల అధికార దుర్వినియోగంపై సిబిఐతో దర్యాప్తు నిర్వహించాలని




కోరారు. ప్రశ్న రావణ్ ను వెంటాడడం, వేధించడం మానుకుని జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి 7 సంవత్సరాల లోపు శిక్ష పడే కేసులలో స్టేషన్ బెయిల్ ఇవ్వవలసి ఉండగా ప్రశ్న రావణ్ ను గత 5 రోజులుగా పిఠాపురం పోలీసులు హైదరాబాద్ లో మొదటి అరెస్టు చేయగా, 2వ అరెస్టు కాకినాడ పోలీసులు, 3వ అరెస్టు మచిలీపట్నం పోలీసులు, 4వ అరెస్ట్ పాయకరావుపేట పోలీసులు, 5వ అరెస్ట్ ఏలూరు పోలీసులు చేయడం అప్రజాస్వామీకం, రాజ్యాంగ విరుద్ధం. వీటి అన్నింటిలో న్యాయస్థానాలు వరుసగా బెయిల్ మంజూరు చేస్తున్నా ప్రశ్నించే గొంతుకను చంపాలని దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేయడం దారుణమన్నారు. గంజాయి, డ్రగ్స్, బెల్ట్ షాపులు, ఘర్షణలపై పోలీస్ వ్యవస్థ దృష్టి పెట్టకుండా ప్రశ్నించే రావణ్ పై అక్రమ కేసులు బనాయించడానికి వందలాది మంది పోలీసులను కేటాయించడం ప్రజాస్వామ్య విరుద్ధం. అధికార పార్టీ నేతలు పచ్చి బూతులతో మాట్లాడుతున్న వారిపై ఒక్క కేసు ఉండకపోగా పలు సామాజిక,ఆర్థిక,రాజకీయ, సాంస్కృతిక సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే భావనకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని జన చైతన్య వేదిక విజ్ఞప్తి చేస్తుంది. ఇలాంటి చర్యలు కొనసాగుతూ ఉంటే తటస్తులుగా ఉన్న ఓటర్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కోల్పోతారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మేధావులు మౌనం వీడి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

# రాహుల్ మృతిపై సమగ్ర దర్యాప్తుతోనే నిజాలు వెలుగులోకి రావాలి ....

## జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్


ఇంజినీరింగ్ విద్యార్థి అంకం రాహుల్ మృతి ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక, పారదర్శక దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ డిమాండ్ చేశారు. సోమవారం మీడియా సమావేశంలో చేరాల వంశీ మాట్లాడుతూడ. రాహుల్ మృతి కేవలం ఒక కుటుంబానికి జరిగిన విషాదం మాత్రమే కాదని, రాష్ట్రంలోని విద్యార్థుల భద్రత, విద్యాసంస్థల బాధ్యత, దర్యాప్తు వ్యవస్థపై సమాజం ఆలోచించాల్సిన పరిస్థితిని ఈ ఘటన కల్పించిందని, ఈ ల్ కేసులో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలకు వెళ్లకుండా అన్ని కోణాల్లో విచారణ చేపట్టి నిజానిజాలను వెలికితీయాలని, బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబెట్టాలని ఆయన కోరారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన వివరాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని




పేర్కొన్న ఆయన, ప్రతి విద్యార్థి భద్రతకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, విద్యార్థి కౌన్సెలింగ్ కేంద్రాలు, మానసిక ఆరోగ్య సహాయ వ్యవస్థల పనితీరుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, విద్యార్థులకు భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంకం రాహుల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని తెలిపారు. ఈ కేసులో ఎలాంటి ఒత్తిళ్లు, ప్రభావాలకు తావు లేకుండా దర్యాప్తు జరగాలని, నిజాలను దాచిపెట్టే ప్రయత్నం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విద్యార్థుల భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని సూచించారు. ఈ ఘటనలో వాస్తవాలను వెలికితీయడానికి పారదర్శకమైన దర్యాప్తు అవసరమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల్లో బాధ్యతాయుతమైన పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్ మృతి ఘటనపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేలా దర్యాప్తు సంస్థలు పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని, దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కోరారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాది కోర్టును కోరారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఇంకా పలువురు సాక్షులను విచారించాల్సి ఉందని తెలిపారు. ఈ దశలో బెయిల్ మంజూరైతే వారిపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. భగీరథ్ జైలులో ఉంటేనే దర్యాప్తు పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు.మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీసులు దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన తర్వాత



ఆరోపణల తీవ్రత దృష్ట్యా అభియోగాలను సవరించినట్లు కోర్టుకు వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం పెంచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

# ధర్మన్నగూడ సర్పంచ్ పద్మావతి

## బాలరాజు స్పెషల్ బస్ కు శ్రీకారం



హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి జులై 6

ధర్మన్నగూడ గ్రామ సర్పంచ్ పండుగ పద్మావతి బాల్రాజ్ గ్రామ ప్రజల కోరిక మేరకు ధర్మన్నగూడ నుంచి హైదరాబాద్ నిత్యం విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు రోజువారి కూలీలు వెళ్లడం జరుగుతుంది అయితే నంది వనపర్తి నుండి మీరు ఖాన్ పేట నుండి వచ్చే బస్సులు పూర్తి సీటింగ్ కెపాసిటీతో రావడం వలన దర్మన్నగూడ ప్రజలు ప్రతిరోజు బస్సులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయం గమనించిన గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్ రవి ఈరోజు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇందులో ఆకుల శ్రీను మరియు సదానందం చొరవతో ఇంకా రెండు సర్వీసులు నడపవలసిందిగా కోరడం జరిగింది అందుకు డిపో మేనేజర్ యాచారం సర్వీస్ ని కూడా ఓకే చెప్పడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు

# గ్రామ సర్పంచ్ అంబోజి రమేష్ ఆధ్వర్యంలో కొత్త బస్సు ప్రారంభోత్సవం




హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి జులై 6

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతుల్ల గ్రామం

ఇబ్రహీంపట్నం నుండి చింతుల్ల... చింతుల్ల నుండి వయా ధర్మన్నగూడ మీదుగా యాచారం కొత్త బస్సు చిన్న తుండ్ల గ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా గ్రామ సర్పంచ్ అయినటువంటి ఆంబోజి రమేష్ మాట్లాడుతూ గ్రామం నుండి మండలమునకు వివిధ కారణాల దృష్ట్యా పోవలసి వస్తుంది మరియు రైతులు పండించిన పంటలు కూరగాయలు రైతుకు సంబంధించిన విత్తనాలు ఎరువులు తెచ్చుకోవడానికి అతి చెరువులో మన మండలం అయినటువంటి యాచారం ప్రైవేట్ వాహనాల మీద తెచ్చుకోవడం జరుగుతుంది అయితే ఒక సర్వీస్ ఉంటే రావడానికి పోవడానికి వీలు పడుతుందని ఉదయం 10 గంటల సమయంలో ధర్మాన్నగూడెం మీదుగా యాచారం వెళ్లడం మరల తిరుగు ప్రయాణం ఇబ్రహీంపట్నం నుండి యాచారం మీదుగా చిన్న తుండ్ల చేరడం జరుగుతుంది ఇట్టి సర్వీసును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది

# ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ఆదివారం

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారిని మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయలు గారిని రాష్ట్రంలో పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ మిత్రల గురించి వివరించడం జరిగినది అతి తక్కువ వేతనం సంక్షేమ పథకాలు రావటం లేదని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది . పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయులు గారు మాట్లాడుతూ ఈ సమస్య ప్రభుత్వానికి సంబంధించిన పాలసీ అని ఈ నిర్ణయం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గారితో మాట్లాడి నా వంతు ప్రయత్నం చేస్తానని అదే విధంగా పలుమార్లు మీరు వినతి పత్రాలు



అందజేశారని కానీ మీకు న్యాయం జరగటం లేదు కారణం ముఖ్యమంత్రి గారువైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు కలిసి తీసుకునే రాష్ట్ర బడ్జెట్ కు సంబంధించిన పాలసీ కాబట్టి మరలా ఒకసారి ఈ సమస్యను మంత్రిగారికి తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

ధన్యవాదములు



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలోని అచ్యుతాపురం మండలం ఎస్‌టీబీఎల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అనకాపల్లి జిల్లా రోడ్స్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి నూతనంగా విధుల్లో చేరిన కే.వి. రంగయ్య ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కే.వి. రంగయ్య ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు..

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
07 మంగళవారం జూలై 2026.

# పలువురికి CMRF చెక్కుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గారు



పదవిలో లేకపోయినా ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ... ప్రతి ఇంటికి భరోసాగా నిలుస్తున్న నాయకుడు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన ₹1,47,500 విలువైన చెక్కులను గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు అందజేశారు.

లబ్ధిదారులు:

9 నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన కట్ట సంగమేశ్వర్ గారు 60,000 రూపాయలు.
9 నాగల్ గిద్ద మండలం గురు సింగ్ తండాకు చెందిన మౌనిక గారు 17,500 రూపాయలు.
9 నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట్ గ్రామానికి చెందిన స్పందన గారు 15,000 రూపాయలు.
9 సత్యగామా గ్రామానికి చెందిన అంబదాస్ గారు 43,500 రూపాయలు.
9 సత్యగామా గ్రామానికి చెందిన రుతమ్మ గారు 11,500 రూపాయలు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఆసుపత్రి వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడేలా జవీ=ఖీ చెక్కులు అందేలా ప్రత్యేక చొరవ చూపిన మాజీ ఎమ్మెల్యే శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చారి, సర్పంచులు వెంకటేశం, భూపాల్, నాయకులు సురేష్ నాయక్, దస్తగిరి, భూమయ్య, సత్యం,మండల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సేవకు పదవి అవసరం లేదు... సేవ చేయాలనే సంకల్పం ఉంటే చాలు అని మరోసారి నిరూపించిన నాయకుడు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు.

# వృద్ధుల సంక్షేమం ...

## సమాజానికి సౌభాగ్యం

### కాండ్రేగుల వెంకటరమణ







వృద్ధుల హక్కుల రక్షణ, ఆర్థిక, ఆరోగ్య, సామాజిక భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వి.వి.రమణ రైతుభారతి హాలులో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న వృద్ధుల సంక్షేమ పథకాల వివరాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచాలని సూచించారు. సమాజంలో ప్రతి వ్యక్తికి సామాజిక న్యాయం అందేలా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరక్టర్ గోరింకల చంద్రిక మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్లు, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి వయ వందన యోజన, రాష్ట్రీయ వయోశ్రీ యోజన, పేద వృద్ధులకు కళ్లద్దాలు, వినికిడి యంత్రాలు, వాకింగ్ స్టిక్స్, వీల్‌చైర్లు మొదలగు సహాయక పరికరాలను అర్హులకు అందించడానికి కృషి చేస్తానన్నారు. వృద్ధుల సంక్షేమ పథకాలు అమలులో భాగంగా త్వరలో ప్రత్యేక శిబిరాన్ని అనకాపల్లిలో నిర్వహిస్తామన్నారు. ప్రఖ్యాత హోమియో వైద్యులు డాక్టర్ కె. నాగరాజు వయోవృద్ధులు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, జీవనశైలి, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న కాండ్రేగుల వెంకటరమణ, గోరింకల చంద్రిక, కె.నాగరాజు లను సత్కరించారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి కాండ్రేగుల దుర్గా ప్రసాదరావు, భీశెట్టి కృష్ణ అప్పారావు, కాండ్రేగుల విశ్వేశ్వరావు, విల్లూరి రాము, శరగడం నూకరాజు, బుద్ధ అప్పారావు, పిరాట్ల మూర్తి, బొడ్డేడ అప్పారావు, ఎం.అప్పారావు, ఆడారి అప్పారావు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణ సారధి

## – డాక్టర్. బాబు జగజీవన్ రామ్


హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్.
సమాజంలో ఎందరో జన్మిస్తున్నారు మరియు గతిస్తూనే ఉన్నారు. కాని, కొందరు మాత్రమే, కార్యం కోసం జన్మించి, ఆ కార్యాన్ని పూర్తి చేసి, భౌతికంగా ఈ లోకానికి దూరమై, ప్రజల హృదయాలలో నిత్యమూ జీవించే ఉంటారు. వారినే కారణ జన్ములు అంటారు. ఆ కోవకు చెందిన మహానుభావుడే, భరతమాత ముద్దుబిడ్డ, నవ భారత నిర్మాణ సారధి, డాక్టర్ బాబు జగజీవన రామ్. ఆది జాంబవ వంశంలో, జాంబవ అంశతో జన్మించి, సర్వజనులను సమాన దృష్టితో చూసిన, బ్రహ్మజ్ఞాని. పరిపాలనలో దిట్ట, సుక్షత్రియ చక్రవర్తి బాబుజీ.

స్వాతంత్ర్య భారతదేశ మొదటి కార్మికశాఖ మంత్రిగా, కార్మికుల కోసం, ఎన్నో రకాల భద్రతా సౌకర్యాలు కల్పించి, ఉద్యోగులను ప్రభుత్వ బిడ్డలుగా చూసుకున్న గొప్ప మానవతా మూర్తి బాబుజి.

తపాలాశాఖ మంత్రిగా అప్పటివరకు నలభై వేలు గా ఉన్న పోస్ట్ ఆఫీస్ లను 2,20,000 పైగా పెంచి, ప్రతి ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ మరియు తపాలా ఉద్యోగి నియమించి. తపాలా ఉద్యోగికి సైకిల్, యూనిఫామ్ మరియు గొడుగు సౌకర్యం కలిపించిన మహనీయ మంత్రి బాబుజి.

విమానయానశాఖ మంత్రిగా, 18 ప్రైవేట్ విమాన సంస్థలను, ఒక్క సంతకంతో, ఎయిర్ ఇండియాగా జాతీయ కరణం చేసిన, గొప్ప సామజిక సామ్యవాది బాబుజి.

రైల్వే శాఖ మంత్రిగా, గిరిజనులు అనబడేవారు, గిరికే పరిమితం కాకుండా, అడవులలో దొరికే ఉత్పత్తులను, రైల్ ప్రయాణికులకు అమ్ముకునే విధముగా, వారికి ఉచిత పాస్ లు ఇచ్చి, సభ్యసమాజంలో కలిసిపోయే విధముగా సహరించటం జరిగింది. అదే విధముగా, రైల్వే సంస్థలలో గిరిజనులకే కాంటీన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. రిజర్వేషన్స్ చక్కగా అమలు కావాలంటే, నియామక కమిటీ లలో ఆయావర్గాల ప్రతినిధులు ఉండేలాగా చేసిన, గొప్ప




సామజిక విప్లవ వాది బాబుజి.

వ్యవసాయ శాఖ మంత్రిగా, హరిత విప్లవానికి నాంది పలికిన పితామహుడు. శాస్త్రవేత్తలతో, మీ పరిశోధన ఫలితాలు, రైతులకు మార్గదర్శికంగా ఉండాలని, నిర్దేశించిన గొప్ప పరిపాలనా శాస్త్రవేత్త. దేశంలో కొన్ని ప్రాంతా లలోనే పంట పండేది. అక్కడ రైతుల నుండి పంటను ప్రభుత్వమే సేకరించి, గోదాములలో దాచిపెట్టి (Food Corporation of India), ఆహారం కోసం అలమటిస్తుండే ప్రాంతాలలో ప్రజా పంపిణి వ్యవస్థ (=ఘ్ఉశీఅ ంష్ట్రశీజూ) ద్వారా, కుటుంబానికి సరిపడు ఆహార పదార్థాలను, తక్కువ రేటుకు ప్రభుత్వమే పంపిణి చేసేవారు. ఆ విధముగా ప్రజలను కరువు కాటకాల నుండి కాపాడిన అన్నదాత మన బాబుజి.

పునరావాస శాఖ మంత్రిగా రాజుల మాన్యాలు, రాజభరణాలు రద్దుచేయించి, భూమి లేని పేదలకు భూములు పంచిపెట్టిన భూదాత మన బాబుజి. ఆ భూములకు వ్యవసాయ అవసరాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వ టానికి ముందుకు రాకపోతే, బ్యాంకులను జాతీయం చేయించి, రైతులకు రుణాలు ఇప్పించిన, ధీశాలి బాబుజి.

రక్షణ మంత్రిగా భారతదేశం ఎల్లవేళలా గొప్పగా చెప్పుకునే విజయం, పాకిస్తాన్ తో యుద్ధం.

అంబెడ్కర్ ను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ చేసిన ఘనుడు బాబుజి. ఈ విషయాన్ని, అంబెద్కర్ చెప్పుకోక పోవటం, ఏపాటి నైతికమో, ఆయనకే వదిలేద్దాం.

దామోదర్ సంజీవయ్య ను ముఖ్యమంత్రిని చేసిన మొనగాడు మన బాబుజి. ఈ విషయాన్ని ఆయన కులస్తులు చెప్పకపోవటం, ఏపాటి నైతికమో వాళ్ళకే వదిలేద్దాం.

కాకాగా ప్రచారం చేసుకునే వెంకటస్వామికి రాజకీయ బిక్ష పెట్టిన గొప్ప నేత మన బాబుజి. కనీసం కాకా కుమారులైన, బాబుజి గురించి చెప్పకపోవటం, వారి విగ్నతకే వదిలేద్దాం.

SC/ST వర్గాల ప్రజల రక్షణ కవచముగా Prevention of Atrocities Act అందించిన మహా మేధావి డాక్టర్ బాబు జగజీవన్ రామ్, మరి ఆయా వర్గాల ప్రజలు బాబుజి ని గౌరవిస్తున్నారా ?

మతాలు మారితే రిజర్వేషన్స్ పొందలేరు, కనుక జన్మతః, ఈ దేశంలో పుట్టిన, నా ప్రజలు, సనాతన ధర్మానికి వారసులు, పిరికి వాళ్ళలాగా విదేశీ మతాలు ఆచరించవద్దు అని మార్గదర్శకం చేసిన గొప్ప గురువు బాబుజి.

జై జాంబవ జై జై జాంబవ

సేకరణ,
దుర్గం వివేక్ ప్రేమ్ రత్నం
సబ్ ఎడిటర్.

# అంటరాని వారి అభ్యున్నతికి జీవితాన్ని దారబోసిన మహనీయుడు

## డా,, జగ్జీవన్ రామ్


# బాబు జగ్జీవన్ కి ఘన నివాళి

బాబు జగ్జీవన్ రామ్ చాలా తక్కువ మందికి తెలిసిన వ్యక్తి. విద్యార్థులను, యువతను ప్రశ్నిస్తే ఈయన గురించి చెప్పేవారు తక్కువ. కానీ ఈయన తన జీవితాన్ని అంటరాని వారి అభ్యున్నతి కోసం అంకితం చేశారు. అంటరానివారికి సమానత్వం సాధించడానికి అంకితమైన సంస్థ అయిన ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనకు దోహదపడ్డారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన బాబూ జగ్జీవన్ రామ్ పుట్టినరోజును చాలా గొప్పగా జరుపుకుంటారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సెలవు దినంగా కూడా పరిగణిస్తారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ గురించి తెలుసుకుంటే..

జగ్జీవన్ రామ్ ను బాబూజీ అని పిలుచుకుంటారు. ఈయన 1908 ఏప్రిల్ 5న బీహార్‌లోని 'అంటరాని' కులంలో జన్మించాడు. ఈయన జన్మించినది సామాన్య రైతు కుటుంబంలోనే. ఈయనకు ఒక అన్న, ముగ్గురు చెల్లెళ్లు ఉండేవారు. ఈయన తన బాల్యంలో, విద్యాభ్యాసం కొనసాగిస్తున్న రోజుల్లో కూడా షెడ్యూల్డ్ కులాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడాలనే తన కోరికను వ్యక్తం చేసేవాడు. బాబూ జగ్జీవన్ రామ్ అడుగడుగునా వివక్షణ ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ ఆ వివక్షలను లెక్క చేయకుండా చదువులో రాణించాడు. 1931 లో సైన్స్ లో డిగ్రీ పొందాడు. అయినప్పటికీ ఆయనకు సామాజిక కార్యకలాపాలపై ఆసక్తి ఉండేది. ఎప్పుడూ అంటరాని వారికి సమానత్వం సాధించే విషయం గురించి ఆలోచించేవాడు. ఈయనలో ఉన్న ఈ తపనను నేతాజీ సుభాష్ చంద్రబోస్ పరిశీలించాడు. ఈ కారణంగా బాబు జగ్జీవన్ రామ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిని ఆకర్షించి అతన్ని రాజకీయ జీవితంలోకి ఆకర్షించేలా చేసింది.

నిజానికి, బాబు జగ్జీవన్ రామ్ 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు నిరంతరాయంగా పార్లమెంటేరియన్‌గా ఉన్నారు. ఇది ప్రపంచ రికార్డును నమోదు చేసింది.

బాబు జగ్జీవన్ రామ్ జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలోని మొదటి క్యాబినెట్‌లో సభ్యుడు. అంతేకాదు ఈ క్యాబినెట్ లో ఆయన అతి పిన్న వయస్కుడైన మంత్రిగా, భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఉండేవారు. ఆయన ఉన్నత పదవులకు వెళ్లి రక్షణ మంత్రిగా (1970 – 1974), ఉప ప్రధాన మంత్రిగా (1977 – 1979) కూడా పనిచేశారు. ఆయన 1986లో మరణించారు. ఆయన మరణించే వరకు పార్లమెంటు సభ్యుడిగా




కొనసాగారు

Ramesh dharmalla‹
TY News Telugu

## రాత్రి తాగడం.. పొద్దున్నే వాగడం తప్పితే.. నీ జీవితంలో ఒక్క మంచి పనైనా చేశావా? : ప్రకాశ్ రాజ్‌పై బండ్ల గణేశ్ ఫైర్

రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోన్న యూట్యూబర్ 'ప్రశ్న రావణ్' అలియాస్ జోసెఫ్ బచ్చలకూరి జోసెఫ్ అరెస్ట్ వ్యవహారం ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమలోనూ పెను దుమారం రేపుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో రావణ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపగా, ఈ ఘటనపై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, నిర్మాత బండ్ల గణేశ్ మధ్య సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది.

ప్రభుత్వంపై ప్రకాశ్ రాజ్ ఫైర్: 'గేమ్ ఆన్' అంటూ హెచ్చరిక

ప్రశ్న రావణ్‌కు గన్నవరం కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంపై నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా స్పందించారు. ఇవాళ ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. "పోలీసులు పెట్టిన తప్పుడు కేసుల్లో కోర్టు నాలుగుసార్లు బెయిల్ మంజూరు చేసినా, ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. ఇప్పుడు ఏకంగా దేశద్రోహం కేసు పెట్టి రిమాండ్‌కు పంపడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన దేశద్రోహులు అయిపోతారా?" అని ప్రకాశ్ రాజ్ నిలదీశారు. ఇది కేవలం ప్రశ్నించే గొంతులను అణచివేసే కుట్రలో భాగమేనని ఆయన మండిపడ్డారు.

రావణ్ ఫోన్ పోలీసుల వద్దే ఉందని, అందులోని వ్యక్తిగత సమాచారాన్ని లీక్ చేసి అతడిని, అతనికి మద్దతుగా నిలిచే వారిని మానసికంగా వేధించే ప్రమాదం ఉందని ప్రకాశ్ రాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. "మీ ఆట ప్రొఫెసర్ నాగేశ్వర్‌తో మొదలైంది. దీనికి ప్రజలే తగిన ముగింపు పలుకుతారు" అంటూ 'గేమ్ ఆన్' అని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

ప్రకాశ్ రాజ్‌కు బండ్ల గణేశ్ ఘాటైన కౌంటర్

ప్రకాశ్ రాజ్ వీడియోపై పవన్ కల్యాణ్ వీరాభిమాని, నిర్మాత బండ్ల గణేశ్ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ప్రకాశ్ రాజ్ వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని ఘాటైన ట్వీట్ చేశారు. "నువ్వు రాత్రి తాగుతావు... ఉదయాన్నే వాంతులు చేసుకుంటావు. నీ జీవితంలో చెప్పుకోదగ్గ మంచి పని ఒక్కటి కూడా లేదు. నీకు వ్యాపారాలు లేవు, సినిమాలు లేవు, షూటింగులు లేవు. కేవలం పనికిరాని మాటలు, పనికిరాని పోస్టులు, పనికిరాని గొడవలు... ఇదే నీ దినచర్య. ప్రశాంతంగా నీ పని నువ్వు చూసుకో. అనవసరంగా ఇతరుల గురించి వాగి నీ విలువ తగ్గించుకోకు" అంటూ బండ్ల గణేశ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



కొత్తదేమీ కాని వివాదం

అంతకుముందు కూడా ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై బండ్ల గణేశ్ తీవ్రంగా స్పందించారు. "ప్రతి విషయంలోనూ నువ్వు అతిగా ప్రవర్తిస్తున్నావు. ఈ డ్రామా అంతా ఎవరి మెప్పు కోసం? ముందు నీ స్థాయి, వ్యక్తిత్వం ఏంటో అద్దంలో చూసుకో. ప్రపంచాన్ని నువ్వే నడిపిస్తున్నట్లు, దేశ భవిష్యత్తు నీదే అన్నట్లు బిల్డప్ ఇవ్వడం చూస్తే నవ్వొస్తోంది. నీ అహంకారం చూసి అసహ్యం వేస్తోంది. కొంచెం అణకువగా ఉండు, హద్దులు దాటితే ఉన్న గౌరవం కూడా పోతుంది" అంటూ ఆదివారం నాడు బండ్ల గణేశ్ హెచ్చరించారు. దానికి కొనసాగింపుగా నేడు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించడంతో ఈ 'ట్వీట్ వార్' మరింత ముదిరింది.

## సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న 'ఓ సుకుమారి'... ఈ నెలలోనే రిలీజ్!




ఐశ్వర్య రాజేశ్, తిరువీర్ జంటగా నటించిన 'ఓ సుకుమారి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసింది. ఫాంటసీ అంశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని జులై 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజకీయ నాయకుడు కావాలనుకునే ఓ యువకుడు, సుకుమారి (ఐశ్వర్య రాజేష్) అనే పల్లెటూరి అమ్మాయి ప్రేమలో పడతాడు. అయితే ఆమెను ఎవరు తాకినా షాక్ కొట్టడం అనే విచిత్రమైన సమస్య చుట్టూ కథనం హాస్యభరితంగా, ఆసక్తికరంగా సాగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. తెలుగుతో పాటు తమిళం, ఇతర భాషల్లోనూ ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. U/A సర్టిఫికెట్ రావడంతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందని అంచనాలు నెలకొన్నాయి.

## రెండేళ్ల గ్యాప్‌కు క్షమాపణలు.. నన్ను మీ ఇంటివాడిని చేసుకోండి : తిరుపతిలో అఖిల్ ఎమోషనల్ స్పీచ్


అక్కినేని యువ హీరో అఖిల్ తన రాబోయే చిత్రం 'లెనిన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తిరుపతిలో అభిమానుల కోలాహలం మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు రెండున్నరేళ్లుగా అభిమానులకు ముఖం చూపించలేకపోయినందుకు క్షమాపణలు చెప్పారు. "గ్యాప్ వచ్చేసింది, అందరికీ సారీ. మీతో కమ్యూనికేట్ చేయలేకపోయాననే బాధ నా మనసులో ఉంది. దయచేసి నన్ను మీ ఇంటి వాడిగా చేసుకోండి, నన్ను మీ ఇంటికి తీసుకెళ్లిపోండి. అప్పుడే నేను సంతోషంగా ఉంటాను" అంటూ అఖిల్ చేసిన వ్యాఖ్యలు అభిమానులను కదిలించాయి.

నాలోని బాధే 'లెనిన్' కథ

ఈ సుదీర్ఘ విరామం తర్వాత తాను ఒక పాజిటివ్ మైండ్‌సెట్‌తో వచ్చానని అఖిల్ తెలిపారు. 'లెనిన్' సినిమా తన జీవితంలోకి ఎలా వచ్చిందో వివరిస్తూ, "రెండేళ్ల క్రితం మీ సీమ బిడ్డ, దర్శకుడు నందు మురళీ కిశోర్ అబ్బూరు ఒక అద్భుతమైన కథ చెప్పారు. ఆ కథలో నా మైండ్‌లో రన్ అవుతున్న పెయిన్, జర్నీ కనిపించాయి. ఇది నా కోసమే రాశావు, ఇంకెవరితోనూ చేయవద్దని వెంటనే అతడిని హగ్ చేసుకుని చెప్పాను" అని అఖిల్ గుర్తుచేసుకున్నారు. దర్శకుడు నందును తనకు అందించినందుకు ఆయన తల్లిదండ్రులకు వేదికపైనే కృతజ్ఞతలు తెలిపారు. జూలై 10న 'లెనిన్' చిత్రంతోనే వారికి ధన్యవాదాలు తెలియజేస్తామని అన్నారు.

టీమ్‌పై ప్రశంసల వర్షం

ఈ సినిమా ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరినీ అఖిల్ పేరుపేరునా స్మరించుకున్నారు. సంగీత దర్శకుడు తమన్ ఈ సినిమాకు ప్రాణం పోశాడని, కొన్నిచోట్ల పూనకాలు తెప్పించే సంగీతం ఇచ్చాడని కొనియాడారు. "నన్ను, నా జర్నీని అర్థం చేసుకున్నందుకు థాంక్యూ నందు. నువ్వు దొరకకపోయి ఉంటే నేను 'లెనిన్'తో వచ్చేవాడిని కాదు" అని దర్శకుడిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. చిత్ర కథానాయిక భాగ్యశ్రీ బోర్సే నటనను ఎంతగానో మెచ్చుకున్నారు. "సెట్‌లో ఆమె నటన చూసి, నేను మరింత ఒళ్లు దగ్గర పెట్టుకుని నటించాల్సి వచ్చింది" అని ప్రశంసించారు. అలాగే నిర్మాతలు నాగవంశీ, తన తండ్రి నాగార్జున ప్రోత్సాహాన్ని, బ్రహ్మాజీ, శివాజీ, సునీల్ వంటి సీనియర్ నటుల సహకారాన్ని కూడా అఖిల్




ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఇక సినిమానే మాట్లాడుతుంది

ఈసారి తాను ఎక్కువగా మాట్లాడబోనని, జూలై 10న సినిమానే మాట్లాడుతుందని అఖిల్ స్పష్టం చేశారు. "రెండున్నరేళ్లుగా మేం పడిన కష్టానికి థియేటర్లలో వచ్చే స్పందనే సమాధానం. అప్పుడే నేను మాట్లాడతాను. ఇప్పుడు మీ ఇంటి వాడిగా వచ్చాను, నన్ను ఆదరించండి" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన 'లెనిన్' చిత్రం జూలై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'సత్లుజ్' వివాదం.. సినిమాలో దేశ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే సన్నివేశాలు?




పంజాబీ నటుడు దిల్‌జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' చిత్రాన్ని జీ5 ఓటీటీ వేదిక నుంచి తొలగించారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలను భారత్ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్న ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ఈ చిత్రం తొలుత 'పంజాబ్ 95' పేరుతో రూపొందింది. థియేటర్లలో విడుదలకు అనుమతి రాకపోవడంతో ఇటీవల 'సత్లుజ్' పేరుతో జీ5లో విడుదల చేశారు. అయితే విడుదలైన మరుసటి రోజే చిత్రాన్ని తొలగించారు.సినిమాలోని కొన్ని భాగాలపై గతంలోనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అవే అంశాలు దేశ వ్యతిరేక శక్తులకు ఉపయోగపడే ప్రమాదం ఉందని భావించినట్లు పేర్కొన్నాయి.ఈ చిత్రం పంజాబ్‌లో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న సమయంలోని పరిస్థితుల ఆధారంగా తీశారు. అప్పుడు ఎన్‌కౌంటర్లు, మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని వెలుగులోకి తీసుకువచ్చిన సామాజిక కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా సినిమాను తెరకెక్కించారు.చిత్రాన్ని తొలగించిన విషయాన్ని జీ5 అధికారికంగా ధ్రువీకరించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సినిమా భారత్‌లో అందుబాటులో ఉండదని ప్రకటించింది. అయితే చిత్ర బృందానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది.చట్టపరమైన అన్ని మార్గాలను అనుసరించి వీలైనంత త్వరగా సినిమాను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని జీ5 వెల్లడించింది.ఇక దిల్‌జిత్ దోసాంజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. "చీకటిని నేను సవాల్ చేస్తున్నాను" అంటూ పోస్ట్ చేశారు. తర్వాత లైవ్‌లో మాట్లాడుతూ, ఒకసారి ఇంటర్నెట్‌లోకి వచ్చినది పూర్తిగా తొలగించలేరని అన్నారు. "నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా పంజాబ్‌తోనే ఉంటాను" అని వ్యాఖ్యానించారు.సినిమా తొలగింపును ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ మల్విందర్ సింగ్ కాంగ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ ఖైరా తప్పుబట్టారు. సరైన వివరణ లేకుండా సినిమాను తొలగించడం నిరాశ కలిగించిందని అన్నారు.'సత్లుజ్' చిత్రం 2022లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)కి వెళ్లింది. అప్పట్లో 127 కట్‌లు సూచించారని చిత్ర నిర్మాతలు ఆరోపించారు. మూడు సంవత్సరాల తర్వాత ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మళ్లీ వివాదంలో చిక్కుకుంది.

## అవకాశాల కోసం రాజీ పడొద్దు: యువ నటులకు కాజల్ హితవు

సినీ పరిశ్రమలో అవకాశాల కోసం ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టవద్దని, వ్యక్తిగత హద్దులను దాటవద్దని యువ నటీనటులకు సీనియర్ నటి కాజల్ అగర్వాల్ హితవు పలికారు. తన తాజా చిత్రం 'ది ఇండియా స్టోరీ' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన రెండు దశాబ్దాల సినీ ప్రస్థానంలోని అనుభవాలను పంచుకున్నారు."అవకాశాల కోసం ప్రతిదానికీ 'యస్' చెప్పాల్సిన అవసరం లేదు. మనకు నచ్చని లేదా అసౌకర్యంగా అనిపించే విషయాలకు ధైర్యంగా 'నో' చెప్పడం నేర్చుకోవాలి" అని కాజల్ స్పష్టం చేశారు. తన కెరీర్‌లోనూ ఇబ్బందికరంగా అనిపించిన బికినీ సన్నివేశాలను, శృతిమించిన శృంగార దృశ్యాలను తిరస్కరించానని.. వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుకోవడం అత్యంత ప్రధానమని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం సోషల్ మీడియా కారణంగా యువ నటీనటులు విపరీతమైన ఒత్తిడిని, అవాస్తవిక సౌందర్య ప్రమాణాలను ఎదుర్కొంటున్నారని కాజల్ ఆవేదన వ్యక్తం చేశారు. "వారిని చూస్తుంటే బాధగా ఉంది. ఈ ఒత్తిళ్లను తట్టుకుని వారు పరిశ్రమలో నిలదొక్కుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. తన కెరీర్ ఆరంభంలో బరువు పెరగడం, తగ్గడం వంటి అంశాలపై కొన్ని సూచనలు ఎదురైనప్పటికీ, ప్రస్తుత పరిస్థితులతో పోలిస్తే నాటి ఒత్తిడి చాలా తక్కువేనని ఆమె గుర్తుచేసుకున్నారు.'ది ఇండియా స్టోరీ' చిత్రం కోసం చేసిన పరిశోధన ద్వారా



దేశంలోని ఆహార భద్రత సమస్యలపై తనకు అవగాహన పెరిగిందని, ఆ ప్రభావంతో తన కుటుంబ జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకున్నానని కాజల్ వివరించారు.





